# కాంగ్రెస్ వలస పక్షులను నమ్మొద్దు

- **సీఎం కేసీఆర్ పాలనలోనే అభివృద్ధి**
- **పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు నా కుటుంబ సభ్యులు**
- **అందరి ఆత్మీయత, ఆశీర్వాదంతో భారీ మెజార్టీతో గెలుస్తా**
- **ఎన్నికల ప్రచారంలో బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు**



సోమారంలో ఇంటింటి ప్రచారంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు, నవంబర్ 27 : ఎన్నికలు రావడంతో అధికారం కోసం కాంగ్రెస్ నేతలు వలస పక్షులను ఇక్కడికి పంపారని, వారి మాటలను ప్రజలు నమ్మొద్దని బీఆర్ఎస్ పాలకుర్తి నియోజకవర్గ అభ్యర్థి, మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని సోమారం, జమస్థాన్‌పురం, మడిపల్లి గ్రామాల్లో అశేష ప్రజానీకం మధ్య ఎర్రబెల్లి ఎన్నికల ప్రచారం కొనసాగించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ప్రజల కష్టసుఖాల్లో, కరోనా విపత్కర సమయంలో అండగా ఉన్నాను.. ఈ ఎన్నికల్లో తనకు తోడుగా ఉండి ఆశీర్వదించాలని కోరారు. పాలకుర్తి నియోజకవర్గానికి తాగు, సాగునీరు అందించామని, ఆలయాలను అభివృద్ధి చేశామన్నారు. 60 ఏళ్లు దేశం, రాష్ట్రాన్ని కాంగ్రెస్ పాలించినా కరెంటు సరిగా ఉండేది కాదని, ప్రజలు తాగు, సాగునీటి సమస్యలను ఎదుర్కొన్నారని గుర్తు చేశారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో తొమ్మిదిన్నరేళ్లలో 24 గంటలు కరెంటు, ఇంటింటికీ మిషన్ భగీరథ నీళ్లు, పంటలకు సాగునీరందించామన్నారు. ప్రాజెక్టులతో పాటు అనేక చెక్‌డ్యాములు నిర్మించామని చెపారు. తన జీవితంలో ఎక్కువ భాగం కుటుంబ సభ్యుల కంటే జనం మధ్యనే గడిపానని, నియోజకవర్గంలోని ప్రజలు తనను దయన్నఅని ఆప్యాయంగా పిలుచుకుంటారని, దీన్ని అదృష్టంగా భావిస్తున్నానని పేర్కొన్నారు. ఇప్పుడు తనపై పోటీ చేసే కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వలస పక్షి అని, ప్రజలకు వారు తెలియరని పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారంలో వారు అబద్దాలు చెబుతున్నారని, ప్రజలు వాస్తవాలు గమనించి తనను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్, మాజీ ఎమ్మెల్యే ఎన్ సుధాకర్‌రావు మాట్లాడుతూ.. దయాకర్‌రావు నియోజకవర్గ ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా ఎంతో అభివృద్ధి చేశారని చెప్పారు. సీఎం కేసీఆర్ ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలను అందజేశారని, కాంగ్రెస్ నేతల మాటలు నమ్మొద్దని కోరారు.

### రెడ్డి కులస్తులకు అండగా నిలుస్తా...

తొర్రూరు పట్టణంలోని ఎల్‌వైఆర్ గార్డెన్‌లో సోమవారం నిర్వహించిన రెడ్డి కులస్తుల ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి ఎర్రబెల్లి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తన రాజకీయ జీవితంలో ఏ ఒక్కరికి అన్యాయం చేయలేదన్నారు. తన దగ్గరకు వచ్చే పోలీసు కేసులైనా, భూ వివాదాలకు సంబంధించిన అంశాల్లో ఎవరి వైపు న్యాయం ఉంటే వారి పక్షాన నిలబడాలని అధికారులకు సూచిస్తానని తెలిపారు. గత ఎన్నికల్లో జంగా రాఘవరెడ్డి పోటీ చేసినా రెడ్డి కులస్తులంతా తనకే మద్దతుగా నిలిచారని గుర్తు చేశారు. రెడ్డి కులస్తులు ఎక్కువ శాతం వ్యవసాయ ఆధారిత పనులే చేస్తారని, బీఆర్ఎస్ ప్రభుత్వం వ్యవసాయంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చిందన్నారు. తొర్రూరులో ఎకరం స్థలంలో ఫంక్షన్ హాల్ కట్టిస్తామని, అర్హులైన వారికి ఇండ్లు నిర్మించి ఇస్తామన్నారు. ఆర్థికంగా వెనుకబడిన రెడ్డి సామాజిక వర్గంలోని యువతీ యువకులకు వారి నైపుణ్యాలకు అనుగుణంగా శిక్షణ ఇప్పించి ఉద్యోగాలు ఇప్పించే భాధ్యత తనదేనని హామీ ఇచ్చారు. ఈ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ రాజేందర్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, కిశోర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, మోహన్‌రెడ్డి పాల్గొన్నారు.



కేఎంసీ మైదానంలో వేగంగా జరుగుతున్న సభావేదిక నిర్మాణ పనులు

# నేడు నగరానికి సీఎం కేసీఆర్

- **కేఎంసీ మైదానంలో వరంగల్ తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభ**
- **ఏర్పాట్లను పరిశీలించిన చీఫ్ విప్ దాస్యం, ఎమ్మెల్యే నన్నపునేని**

హనుమకొండ/వరంగల్ చౌరస్తా, నవంబర్ 27 : అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో మంగళవారం వరంగల్‌కు సీఎం కేసీఆర్ రానున్నారు. తూర్పు, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల ప్రజా ఆశీర్వాద సభకు హాజరు కానున్నారు. ములుగు రోడ్డులోని ఎల్‌బీ కళాశాలలో హెలిప్యాడ్‌ను ఏర్పాటు చేశారు. కాగా, సభకు సంబంధించిన ఏర్పాట్లను చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్, ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ సుందర్‌రాజ్ యాదవ్, డీసీపీ బారి సోమవారం పరిశీలించారు. సుమారు 10 ఎకరాలకు పైగా ఉన్న కాకతీయ మెడికల్ కళాశాల మైదానంలో లక్ష మందికి సరిపడా సభ ఏర్పాట్లు జరుగుతున్నాయి. మంగళవారం మధ్యాహ్నం 2గంటలకు హెలికాప్టర్ ద్వారా ఎల్‌బీ కళాశాలకు చేరుకొని అక్కడి నుంచి ప్రత్యేక వాహనంలో కేఎంసీలో ఏర్పాటు చేసిన సభా ప్రాంగణానికి చేరుకొని సభలో మాట్లాడనున్నారు.

### భారీ బందోబస్తు..

సుబేదారి : వరంగల్ కాకతీయ మెడికల్ కళాశాలలో మంగళవారం నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ఎన్నికల బహిరంగ సభకు వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పోలీసు బందోబస్తును కట్టుదిట్టం చేశారు. సభ ప్రాగంణంలో ఎలాంటి ఇబ్బందులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకున్నారు. ట్రాఫిక్ అంతరాయం కలుగకుండా తగిన చర్యలు తీసుకోవాలని సీపీ ట్రాఫిక్ పోలీసు అధికారులను ఆదేశించారు.

**IN THE COURT OF THE PRINCIPAL. JUNIOR CIVIL JUDGE AT WARANGAL**
**O.S.NO. 991 OF 2022**

Between:
1. Mukkera @ Manda Karuna Sree
2. Kukkera @ Bodakuntla Aruna
3. Mukkera @ Narishetti Kavitha
4. Mukkera @ Singani Archana

...Plaintiffs

AND

1. The State of Telangana, rep. by District Collector, Warangal District.
2. To Whom so ever it may concern

...Defendants

To,
D2)
**TO WHOMSOEVER IT MAY CONCERN**
The above named plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs of MUKKERA VARDARAJULU AND MUKKERA KAMALAMMA Who died on 11-04-2020, before the Hon'ble Court against the above defendants. The Hon'ble Court posted the above suit on Dt: 10-11-2023 for your appearance. Therefore you the above named defendant have any objection in declaring the plaintiffs as legal heirs of deceased MUKKERA VARDARAJULU, by appearing before this Hon'ble Court on 29-11-2023 at 10:30 am, in person or through an advocate, to file your objections, failing which the Hon'ble deem that no one has objection to pass a decree infavour the palintiffs to declare them as legal heirs of MUKKERA VARDARAJULU

(By the orders of the Hon'ble Court)

**Sd/- G.Sridhar Reddy**
Advocate
H.No. 2-12-285, KU 2nd Gate,
Hanumakonda City & District.
Mobile: 9989766837

## 3 గంటల కరెంటుతో రైతులకు ముప్పే..

**- దేవర పోశయ్య, రైతు, కడిపికొండ**



మడికొండ : 10 హెచ్‌పీ మోటార్‌తో మూడు గంటల్లో పొలాలకు నీరు పెట్టవచ్చని చెప్పడం రేవంత్‌రెడ్డి తెలివితక్కువతనం. కాంగ్రెస్ పాలనలో కరెంటు కోసం చాలా కష్టపడ్డాం. కరెంటు గురించి కాంగ్రెస్ వాళ్లకు మాట్లాడే అర్హత లేదు. సీఎం కేసీఆర్ 24 గంటలు కరెంటు ఇస్తుంటే ఇబ్బందులన్నీ పోయాయి. మూడు గంటల కరెంటుతో ముప్పే తప్ప రైతులకు ఒరిగేదేం లేదు. రైతులను ఆదుకునే బీఆర్ఎస్ ప్రభుత్వాన్నే ఆదరించాలి. కాంగ్రెస్ హయాంలో ఎరువులు, విత్తనాల కోసం గోస పడ్డాం. ఇప్పుడు అలాంటి పరిస్థితి లేదు.

## ఇప్పడిప్పడే మా బుక్క మేము తింటానం...

**- భూక్యా వస్రాంనాయక్, రైతు, పానీష్‌తండా**

రాయపర్తి : తెలంగాణ వచ్చిన కాన్నుంచే మా భూముల్లళ్ల పంటలు పండుతానయ్. మా బువ్వ మేము తింటానం. కేసీఆర్ దయవల్ల బాయిలు, బోర్లకు 24గంటల పాటు కరెంట్ ఇస్తాండు. దాంతోటి మాకున్న భూములన్నింటినీ సాగు చేసుకుంటానం. పొద్దాంక బోర్లు, బాయిల కాడ మోటర్ పెట్టుకుని పంటలు పారిచ్చుకుంటానం. ఎంత ఎండాకాలం ఒచ్చినా కానీ కనీసం ఒక్క గుంట భూమి కూడా కరెంట్ లేక ఎండిపోవడం లేదు. అసుంటిది కాంగ్రెస్ 3 గంటలే కరెంటు ఇస్తామంటే పిచ్చోడు కూడా ఒప్పుకోడు. ఆ పార్టోళ్లు మతిలేని మాటలు మాట్లాడుడు జర బంద్‌పెడితే మంచిది.



## 3 గంటలు ఇస్తే పంటలు ఎండుతయ్..

**- బాషబత్తిని రాజేందర్, రైతు, కోతులనడుమ**



ఎల్కతుర్తి : గతంలో కోతల కరెంటుతో పంటలెండిన రోజుల్ని ఇంకా మర్చిపోలేదు. నాడు ఎప్పుడు కరెంటు వస్తదో పోతదో తెలియక బాయిల కాడనే ఉండేది. ఓ వైపు కరెంటు లేక, నీళ్లు లేక ఎవుసం చేయాలంటేనే భయమేసేది. ఇప్పుడు పుష్కలంగా నీళ్లు, 24 గంటల కరెంటు వస్తున్నది. ఎంతో ధీమాతో పంటలు వేసుకుంటున్నం. పండిన పంటలను కూడా సర్కారే కొంటున్నది. మళ్లీ ఇప్పుడు కాంగ్రెసోళ్లు 3 గంటలు చాలు.. 10హెచ్‌పీ మోటర్లు పెట్టాలంటే రైతులమంతా ఆగమవుతం. ఎవుసం గురించి తెలియని కొందరు నాయకులు మాట్లాడే మాటల వల్ల రైతుల మనోధైర్యం దెబ్బతింటున్నది. రైతుల గురించి ఎక్కువ ఆలోచించి ఇంకా మేలు చేసే ప్రభుత్వాలు కావాలే తప్ప.. రైతులను గోస పెట్టుకునే ప్రభుత్వాలు మాకొద్దు. 24గంటల కరెంటు ఉండాల్సిందే.

## కాంగ్రెస్‌తోనే కరెంటు గోస

**- కూన అయిలయ్య, కూలీ, ముల్కనూరు**

భీమదేవరపల్లి : కాంగ్రెస్‌తోని పడ్డ కష్టాలు అన్నీఇన్నీ గావు. కాంగ్రెస్ అంటేనే కరెంటు కష్టాలు. నేను, నా భార్య వెంకటమ్మ కూలి పనికే పోతం. నాకు ముగ్గురు బిడ్డలు. కూలి పని చేసి ముగ్గురికి పెండ్లిళ్లు జేసిన. నాకు మూడు బర్రెలున్నయ్.. రోజు వాటిని కాయాలే.. నాకు అవే జీవనాధారం. కాలాన్ని బట్టి సైకిల్‌పై వెళ్లి వాడ వాడలా తిరిగి పండ్లు అమ్ముతా.. ఇప్పుడు సపోటలు అమ్ముతాన. ఈ ప్రభుత్వం ఇచ్చినన్ని పథకాలు ఏ ప్రభుత్వం ఇయ్యలే.. ప్రతి ఇంటికి ఏదో ఒక పథకం తప్పకుండా వచ్చింది. కాంగ్రెస్ హయాంలనైతే కరెంటు లేక అరిగోస పడితిమి. ఇంటికాడ నీళ్లు లేక రిగ్గులకాడనే సగం పూట గిడిచేది. ఇగ పనులకెప్పుడు పోవుడు. ఇప్పుడు 24గంటలు కరెంటే.. ఏ షాపుకెళ్లు.. ఏ ఇంటికెళ్లు కరెంటు ఉండుటుతోని అందరూ ఎవరి పనులు వాళ్లు సంబురంగా జేసుకుంటాండ్రు.



## చాలీచాలని కరెంటుతో ఏం జెయ్యాలె!

**- మాలోత్ రవినాయక్, రైతు, వర్ధన్నపేట**



వర్ధన్నపేట: రోజుకు మూడు గంటలే కరెంటు ఇస్తే రైతులు ఏం జెయ్యాలె. పదేండ్ల కింద కరెంటు సరిగా లేక పంటలు పండక అప్పుల పాలై శానామంది రైతులు ఆత్మహత్య చేసుకున్నరు. 24గంటలు కరెంటు ఉంటేనే వేసుకున్న పంటలకు నీళ్లు పెట్టుకొని పంటలు పండించుకుంటానం. మూడు గంటల కరెంటుతో పది గుంటలు కూడా పారది. కూరగాయలు, పత్తి, మక్కజొన్న పంటలు పండాలంటే 24గంటల కరెంటు ఉండాల్సిందే. కాంగ్రెసోళ్లు 10హెచ్‌పీ మోటర్లు పెట్టుకోవాలె అంటాండ్లు. మోటర్లు ఎట్ల కొనుక్కోవాలె? అందరం వాటిని పెట్టుకుంటే కరెంటు ఎక్కడ సరిపోతది? ఈ విషయాలపై కాంగ్రెసోళ్లకు అవగాహన లేక మాట్లాడుతాండ్లు. మూడు గంటలు, 10హెచ్‌పీ మోటర్లతో ఎట్ల పంటలు పండిత్తరో కాంగ్రెసోళ్లే చెప్పాలె. వ్యవసాయానికి 24 గంటల కరెంటు ఇస్తేనే పంటలు పండించుకోవచ్చు. ఇప్పుడిప్పుడే రైతులం మంచిగ పంటలు పండించుకుంటానం. కేసీఆర్ ప్రభుత్వం ఇస్తున్న నాణ్యమైన కరెంటు, రైతుబంధు, రైతుబీమాతో రైతులు సంతోషంగా ఉన్నరు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

**WANTED**

★రామకృష్ణ గ్రూప్ (AP, న్యూఢిల్లీ No.1) శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల/పేషెంట్ల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు M/F వర్కర్లు 12/24 గంటల డ్యూటీ కొరకు కావలెను. ఏజెంట్లకు 5 వేలు కమీషన్. వృద్ధుల/పేషెంట్ల సేవకు వర్కర్లను 24x7 మీ ఇంటికి పంపగలము. 9281452762, 9515108830.
NT-314461